# పాపప్ప

## రంధి సోమరాజు

ముత్యాల దీవి, ఒక కుగ్రామం. ఆ వూరికి రైలు మార్గంలేదు. ఆ వూరి వాళ్లు పట్నం పోవాలంటే పెద్ద చిక్కే! అయిదారు మైళ్ళు నడిచివస్తే కాలువ తగుల్తుంది. ఆ కాలువ ఒడ్డుకు వెళ్ళేందుకూ సరియైన రోడ్డు లేదు. వర్షాకాలం మోకాలు లోతు బురద దిగబడుతుంది. కాలువ ఒడ్డు కెళ్ళిన తరువాత, ఒక రాత్రంతా పడవలో ప్రయాణం చేయాలి. ఆ తరువాత నాలుగుమైళ్ళు జట్కాలో ప్రయాణం చేస్తే పట్నంతో సంబంధమున్న గోరిపాడనే ఓ పల్లెటూరు తగుల్తుంది. అక్కడ నుంచి 40 మైళ్ళు బస్సులో ప్రయాణం చేస్తే పట్నం చేరుకోవచ్చు. ఆ పట్నం నుంచి మహానగరమైన మద్రాసు చేరాలంటే సుమారు 400 మైళ్ళు ప్రయాణం చేయవలసి ఉంటుంది.

ఇంత మారుమూల ప్రదేశంలో ఉన్న ఆ ముత్యాల దీవిలో అప్పారావనే ఓ పదేళ్ళ పిల్లవాడొకడున్నాడు.

అప్పారావు పల్లెటూళ్ళో ఉంటున్నప్పటికీ తెగఖర్చు చేస్తూ ఉంటాడు. వాడి దూబరా ఖర్చుకు ఓ మితమనేది లేకుండా పోయింది.

ఆ వూళ్ళో చిన్న కాఫీ హోటలొకటి ఉంది. అప్పారావు రోజూ అక్కడకు వెళ్ళి ఇడ్లీన్నూ, పెసరట్టూ మేసేవాడు. ఈ వేళనక ఆ వేళనక కాఫీ త్రాగేవాడు. ఆ వూరికి అమ్మకానికి వచ్చే మిఠాయిుండలు, చేగోడీలు, జంతికలు, పునుకులు కొనుక్కొని అస్తమానూ నమిలేవాడు. ప్రక్కవూళ్ళో జరిగే సంతకు తోడిపిల్లలతో పారిపోయి జేబులో ఉన్న డబ్బులన్నీ చిరుతిళ్ళకు ఖర్చుపెట్టేసేవాడు.

ఈ ఖర్చు లిలా ఉండగా, వాడికి రోజు రోజుకూ క్రొత్తబట్టలు కుట్టించవలసివచ్చేది. బట్టలు పొదుపుగా వాడుకోవడం తెలిసేది కాదు. వాటిని తోళ్ళలా మాసేవాడు. పిల్లలతో కుస్తీలుపట్టి, వాళ్ళతో గొడవలుపడి, గుడ్డలు చింపుకొనేవాడు. రోజూ తండ్రిని క్రొత్తబట్టలు కుట్టించమని మారాం చేసేవాడు.

ఒక్కడే కొడుకవడంవల్ల వాడికోరికలు తీర్చకుండా వాడిని ఏడిపించటానికి ఆతండ్రి



చి॥ అవటపల్లి సీతాజయప్రద

బాలలసంఘం B గ్రూపు సభ్యురాలు; వయస్సు పదేళ్ళు; బాపటలో రెండవ ఫారం చదువుతున్నది. బాలలసంఘం నిర్వహించిన మొదటి పోటీలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నది.

మనసొప్పేదికాదు. కాని ఇలా వాడ్ని నెత్తికెక్కించుకోవడంవల్ల ఇంకా వాడెన్ని చెడుగుణాలకు అలవాటు పడతాడో అని అతడు ఓ మూల భయపడుతూనే ఉండేవాడు.

దీనికి తగ్గట్టుగా అప్పారావు రోజుకో పెన్సిలు పారేసేవాడు. పుస్తకాలు చింపుకొని క్రొత్తపుస్తకాలకోసం గొడవచేసేవాడు. వాడికి డబ్బువిలువ యేమాత్రం తెలిసేదికాదు.

ఈమధ్య వాడు తల్లిదగ్గర ఏడ్చియేడ్చి డబ్బులు పుచ్చుకొని ప్రక్కఊళ్ళో ఉన్న ఓ టూరింగు సినిమా చూసివచ్చాడు.

వీడి ఆటలు మరీ మితిమీరి పోతూంటే ప్పటికి సూరయ్యకు మతిపోయింది.

'వీడిప్పుడే ఇలా దుబారాఖర్చుల కలవాటు పడిపోతున్నాడు. వీణ్ణి రేప్పొద్దుట ఎలాగూ పట్నంలో చదివించవలసివస్తుంది. నా ఎగుతే ఈ పల్లెటూళ్ళో వీడిలా పాడై పోతూంటే అక్కడ ఇంకెంత పాడై పోతాడో మరి చెప్పనే అక్కర్లేదు' అనుకున్నాడు.

డబ్బు గురించి, దాని విలువ గుర్తించి దాన్ని ఎంతజాగ్రత్తగా వాడుకోవాలో, డబ్బు లేకపోతే ఎన్ని ఇబ్బందులు పడవలసి వస్తుందో మొదలైన విషయాలన్నీ వాడికి మెల్లిగా చెప్పిచూశాడు. కాని వాడుతండ్రి ఎదుట ఇవన్నీ జాగ్రత్తగా వింటున్నట్లే నటించేవాడు. వీధిలోకి రాగానే అన్నీ మరిచిపోయేవాడు.

ఈమధ్య వాడు సిగరెట్టుకూడ కాల్చడం మొదలుపెట్టాడు. ఈవిషయం తెలియగానే సూరయ్య కుమిలికుమిలి ఏడ్చాడు. 'అయ్యో! వీడు పూర్తిగా పాడైపోతున్నాడు. చేతులార వీణ్ణి నేనే పాడుచేశాను. గట్టిగా చిదగ్గొట్టి బుద్ధి చెప్పవలసింది. మెత్తగా చెప్పడంవల్ల లాభం వుంటుందనుకోవడం తప్పయింది' అని బాధపడ మొదలుపెట్టాడు.

ఒకరోజున స్కూలుమాష్టరుగారికి తన కొడుకుసంగతంతా చెప్పి, "ఇక మీరే వాడిని ఓ దారికి తీసుకురావాలి..." అని ఎంతో బాధపడి చెప్పాడు. ఇలా చెపుతూన్నప్పుడు

# ★ పొదుపు ★

సూరయ్య ఎంత సిగుపడ్డాడో చెప్పలేం... తనకొడుకు పాడైపోతున్నాడని చెప్పడానికి ఏతండ్రికి పాపం సిగుకలుగదు!

కాని కథ ఇంతదూరం వచ్చినతరువాత ఎవరైనా ఏమిచేయగలరు? చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకోవడంవల్ల ఏమి లాభం? అయినా కాలింపుళ్ళు మాన్పుకోడానికి ప్రయత్నించాలిగదా!

ఆమాష్టరుగారు సూరయ్య చెప్పినదంతా విని "సరేనండి... నేను ప్రయత్నించి చూసాను" అన్నారు.

ఓరోజున ఆయన అప్పారావును దగ్గరగా పిలిచి, "ఇవ్వాళ మధ్యాహ్నం మా ఇంటికొకసారి రారా...' అన్నారు.

అప్పారావు, 'మాష్టారు ఎందుకు పిలిచారు చెప్మా...' అనుకున్నాడు. ఏమి ప్రశ్నలు వేస్తారో అని హడలిపోయాడు. పాఠం వచ్చిందో లేదో అని ఒకసారి ఆ పాఠాన్ని తనకు తనే అప్పజెప్పుకొని ఫరవాలేదు అనుకున్నాడు. ఎక్కాలు అడుగుతారేమో అని బిక్క మొగం పెట్టాడు. నోటిలెక్కలుఅడిగితే చిక్కే అనుకున్నాడు. భయపడుతూ, భయపడుతూ మెల్లగా పిల్లిలా సుందరం మాష్టారుగారింటికివెళ్ళి లోనికి వెంటనే వెళ్ళకుండా అక్కడే అలా గుమ్మందగ్గర నిలబడిపోయాడు.

అప్పారావును గుమ్మంలో చూడగానే మాష్టారు ఎంతో ప్రేమతో, 'రారా...... లోపలికిరా......అక్కడే నిలబడిపోయావేం...' అన్నారు.

ఈ మాటవినగానే అప్పారావు కాస్త స్థిమితపడ్డాడు. డడడడ కొట్టుకుంటూన్న వాడిగుండెలు కాస్త శాంతపడ్డాయి.

మాష్టరుగారు వాణ్ణిపిలిచి, చాపమీద తనదగ్గరే వాణ్ణి కూర్చుండబెట్టుకున్నారు. 'ఏరా...పరీక్షలు దగ్గరకొస్తున్నాయి... బాగా చదువుతున్నావా...' అన్నారు.

అప్పారావు 'బాగానే చదువుతున్నానండీ' అన్నట్లు తలవూపాడు. తలవూపడమంటే వూపాడేగాని ఆతరువాత మాష్టరుగారు ఏమడుగుతారో అని వాడిగుండెలు పీచుపీచు మనడం మొదలు పెట్టాయి.

కాని ఆ మాష్టారు ఆతరువాత వాణ్ణి ఆవిషయమై ఏమీ ప్రశ్నించనే లేదు. ఆయన ఏదో వార్తాపత్రిక తీసుకొని చదువుకోవడం మొదలుపెట్టాడు.

ఆ పేపరువెనుక చిత్రమైన ఓ పెద్దబొమ్మ ఉంది. దానిలో చంద్రమండలానికి ఓ రాకెట్ ఎగిరిపోతోంది. ఆ బొమ్మను చూడగానే అప్పారావుకు ఆ రాకెట్లో కూర్చొని చంద్రమండలానికి ఎగిరి వెళ్ళిపోతున్నట్టే అనిపించింది. ఆ బొమ్మను చూస్తూవుంటే వాడిఊహలు క్షణం నిలకడగా నిలబడటంలేదు.

ఆ బొమ్మక్రింద, కొద్ది సంవత్సరాలలో మానవులు చంద్రమండలానికి హాయిగా ప్రయాణం చేయగలరు అని ఉంది. శాస్త్రజ్ఞులు ఈ ప్రయాణం సుఖవంతం చేయడానికి కావలసిన ఏర్పాటులన్నీ చేస్తున్నారు. అని ఉంది.

అప్పారావు మెల్లిగా మాష్టరుగారి వైపు చూశాడు. అప్పుడే ఆ మాష్టరుగారు వాడివైపుచూశారు. ఇద్దరిచూపులు ఒక్కసారి కలుసుకున్నాయి. అప్పారావు ఎందుకో సిగుపడ్డాడు. ఏదో అడగాలనుకుంటూ అడిగేందుకు జంకుతున్నట్లు కనిపించాడు.

వెంటనే సుందరం మాష్టారు, 'ఏరా... ఏమిటి...'అన్నారు.

అప్పారావు మెల్లిగా, 'మనం చంద్రుడిదగ్గరకు వెళ్ళగలమాండి...' అన్నాడు. అంటూనే అమాయకంగా నవ్వాడు. మాష్టారు ఏమి చెపుతారో వినాలని చెవులు రిక్కించాడు. అప్పుడు వాడికళ్ళు రెండు చుక్కల్లా తళ తళ మెరిశాయి.

వెంటనే మాష్టరుగారు, ఈ బొమ్మ చూశావేమిట్రా...దీన్ని రాకెట్ అంటారు. ఇది మనల్ని చంద్రమండలం లోనికి తీసుకపోతుంది. దీన్ని అమెరికాలో తయారు చేస్తున్నారు.

అప్పారావు తలలో ఏవేవో ఊహాలు ఇంద్రధనుస్సులా మెరిశాయి. వెంటనే వాడు 'అయితే ఆ రాకెట్ ఎక్కాలంటే మనం అమెరికా వెళ్ళాలాండి...'అన్నాడు.

మాష్టరు 'ఔనురా...అది ఎక్కాలంటే మనం అమెరికా వెళ్ళవలసిందే...'

క్షణం ఆలస్యం చేయకుండా అప్పారావు 'అమెరికా ఎక్కడుందండి మాష్టారు...' అన్నాడు. వాడికి వెంటనే అమెరికా వెళ్ళిపోవాలనిపించింది. ఆ సమయంలో ఆ రాకెట్లో కూర్చొని, చంద్రమండలానికి ఎగిరి పోతున్నట్టే వాడి కనిపించింది.

'లండన్ మీదుగా వెళ్తే అమెరికా మనకు సుమారు పదివేల మైళ్ళదూరాన ఉంటుందిరా......విమానంలో ప్రయాణం చేస్తే మూడునాలుగురోజులలో అక్కడకు చేరుకోగలం. ఓడలో అయితే సుమారు పాతిక రోజులుపడుతుంది.

వెంటనే అప్పారావు, 'మరి మనం విమానం ఎక్కాలంటే ఎక్కడ ఎక్కాలండి? మనఊళ్ళోకి వస్తుందాండి విమానం?' అన్నాడు.

ఈ మాటలకు మాష్టరుగారు నవ్వుకున్నారు. తియ్యగా, 'మనఊరిలో విమానం ఆగదురా...అది విమానాశ్రయాలుంటే చోటనే ఆగుతుంది. పెద పెద్ద పట్టణాలు, మహానగరాలు ఉండేచోట విమానాశ్రయాలుంటాయి. మనం విమానం ఎక్కాలంటే బొంబాయికాని, మద్రాసుకాని వెళ్ళి ఎక్కాలి. దీనంతటికీ బోలెడు డబ్బవుతుంది. అసలు మనం బొంబాయి వెళ్ళాలంటేనే ఎంతో అవుతుంది.' అని ఆయన ఆగిపోయారు.

అప్పారావు, 'ఎం తవుతుందండి...?' అన్నాడు. వాడికి తొందర ఎక్కువయింది.

'చాలా ఔతుందిరా...ఎంతో జాగ్ర




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యానుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

త్రగా మనం డబ్బు కూడబెడితేనేగాని ఇలాంటివింతలు మనం చూడలేదు...'

ఎంతవుతుందో తెలుసుకోవాలనే కుతూహలం అప్పారావు మనసులో తాటిచెట్టంత ఎత్తున పెరిగింది. మాష్టరుగారివైపు తమాషాగా చూసి, 'అస లెంత అవుతుందండి...' అన్నాడు.

మాష్టరు వాడివైపు సూటిగా చూసి, 'ఏం నీకు వెళ్ళాలని ఉందేమిటిరా...బాగా డబ్బు కూడబెట్టు. పెద్దయింతరువాత వెళ్ళువు గాని...' అని, 'గోర్రిపాడు వెళ్ళాలంటే పడవకు పావలా పుచ్చుకుంటారు తెలుసా...' అని ఆగిపోయారు.

'అవునండీ....అక్కడనుంచి జట్కా ఎక్కి ఊళ్ళోకి వెళ్ళేందుకు అరణాలు పుచ్చుకుంటారు. అక్కడనుంచి బస్సెక్కి పట్నం వెళ్ళేందుకు రూపాయిపావలా పుచ్చుకుంటారండి.'

'ఔనురా...మరి ఆ రోజున పట్నంలో భోజనాలకు, రిక్షాలకు, రైలుస్టేషనులో కూలీలకు కొంత డబ్బవుతుంది. కొలుతీసి కొలు పెట్టాలంటే డబ్బు మంచి నీళ్ళలా ధారపొయ్యాలి. అక్కడనుంచి మరు రెండు మూడు రోజులు ప్రయాణంచేస్తేగాని బొంబాయి చేరం. బొంబాయికి టిక్కెట్టే రు-25/ లేక 30/- రూపాయిల మధ్య ఉంటుంది.

'అయితే మాష్టారూ...మొత్తం ఓ వంద రాయి లుంటే సరిపోతయ్యాండీ ...'

అప్పారావు వందరూపాయిలైతే ఎలాగైనా సంపాదించెయ్యగల నన్న ధీమాతో మాట్లాడేడు.

మాష్టరుగారు పకపకనవ్వారు. ఓరి పిచ్చి పుల్లయ్యా...విమానం ఊరికే ఎక్కనిస్తారను కున్నావటరా... బొంబాయిలో విమానం ఎక్కి అమెరికా వెళ్ళేందుకు అయిదారు వేల రూపాయిలకు తక్కువ అవదు. మీ ఇంటినీ, మీ పొలాలనూ అమ్మితే అందులో సగంరాదు. ఇక కొన్నిలక్షల మైళ్ళదూరాన ఉన్న చంద్రమండలానికి రాకెట్ లో ఎగిరి వెళ్ళాలంటే కొన్నిలక్షల రూపాయిలవుతాయి తెలుసా...అంతడబ్బు నువ్వెక్కడి నుంచి తేగలవు?

అప్పారావు తల ఈ మాటలతో గిర్రున తిరిగింది. అయ్యబాబో...అంత డబ్బేనండి' అన్నాడు ఎంతో నిరుత్సాహపడిపోయాడు.

'అవునురా... ఎంతో డబ్బుంటే గాని ఇలాంటి వింతలు చూడలేం. అయినా ఇంకోమార్గం లేకపోలేదు. దానికంత డబ్బు అక్కర్లేదుకాని, కనీసం కొన్నివేల రూపాయిలైనా ఉండాలి'

నిరాశపడిపోయిన అప్పారావుతో మళ్ళీ ఆశలు చిగురించాయి. 'అదేమిటండి మాష్టారు...' అన్నాడు.

'నువ్వు పెద్దపెద్ద చదువులు చదివితే శాస్త్ర విజ్ఞానంలో డిగ్రీలు సంపాదిస్తే అప్పుడు మన భారతప్రభుత్వమే చంద్రమండలంలోని వింతలు పరిశీలించి ప్రజలకు చెప్పేందుకు నిన్ను తమ స్వంత ఖర్చుమీద పంపిస్తుంది. అప్పుడు నువ్వు అలాంటి రాకెట్లు మన భారతదేశంలోనే తయారయేట్లు కృషిచేసే ప్రజలు మరింత సంతోషిస్తారు. ఇక ఈ ప్రయాణం కోసం అప్పుడు ఎవ్వరూ అమెరికా వెళ్లనే అక్కర్లేదు. కాని ఇదంతా జరగాలంటే పెద్ద పెద్ద చదువులు నువ్వు చదవాలి కదా! అందుకు కొన్ని వేలైనా అవుతుంది. చూశావా డబ్బు విలువ! అది లేనిదే ఏ పనీ జరగదు. మీ నాన్నను బాగా డబ్బు కూడ బెట్టమను. మీ నాన్న అనవసర ఖర్చులకు డబ్బు పాడుచేస్తూ వుంటే, 'నేను పై చదువులు చదవాలి...డబ్బు అనవసరంగా ఖర్చు పెట్టకు నాన్నా...' అను. ఆయన నీకోసం, నీ బాగుకోసం తప్పకుండా తన దూబరా ఖర్చులు తగ్గించుకుంటాడు. అయినా, మీ నాన్నగారు అనవసరంగా ఖర్చు పెడితే మనిషి కాదనుకుంటాను' అన్నారు.

ఈ మాటలు వింటూంటే అప్పారావు ఏదో తప్పుచేసినవాడిలా బాధపడిపోయాడు. 'ఇకెప్పుడూ దూబరా ఖర్చు చేయకూడదు ఒక్క దమ్మిడీ అనవసరంగా పాడుచేయ కూడదు. పై చదువులు చదవాలి. డిగ్రీలు సంపాదించాలి. చంద్రమండలానికి ప్రయాణం చెయ్యాలి' అనుకున్నాడు.

అంతే......

అప్పటినుంచీ అప్పారావు ఎప్పుడూ పుస్తకాలు కాని బట్టలు కాని చినిగిపోనివ్వ లేదు. పెన్సిళ్ళు పారవేయలేదు. హోటలు తిండితినలేదు. సిగరెట్లను ముట్టుకోలేదు. ★


కలవరపడు స్త్రీలకు


"కుసూరి" మాత్రలు మరువకండి మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం వెల (సాదా రు. 3/- (స్పెషల్) రు. 7/- (ఎక్స్ట్రా స్పెషల్) 8/- పోస్టేజీ ప్యాకింగు ప్రత్యేకం.

Available also from all Chemists of Madras City.

P DEVEE & CO. (A.P.) Calcutta-40




చీకటిలో మీ సహవాసి




మీ బేటరీ లైటు

నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి
అది చాలాకాలము వరకు ఎక్కువ
ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.




ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్

బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

E 22